### ప్రతిపక్షాలకు జెండా లేదు..

# ఎజెండా లేదు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- 15న నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- పదేండ్లలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి
- రైతులకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఎల్లారెడ్డి, నవంబర్ 13: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు ఎదురు లేదని, ఇక్కడ పోటీచేస్తున్న నాన్ లోకల్ అభ్యర్థులు ప్రతిపక్ష పార్టీలకు జెండా, ఎజెండాలు లేవని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్‌తో కలిసి ఎల్లారెడ్డిలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. 15న సీఎం కేసీఆర్ ఎల్లారెడ్డికి వస్తున్నారని, 50వేల మందిని సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. పదేండ్లలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఎల్లారెడ్డిలో వంద పడకల వైద్యశాల పనులు వేగంగా జరుగతున్నాయని, గాంధారిలో రూ.పది కోట్లతో రోడ్డు పనులు పూర్తి చేశామని చెప్పారు. గాంధారి మండలంలోని బుగ్గగండి రోడ్డు పనులు రూ.14కోట్లతో చేపడుతున్నామని అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోనే రూ.50కోట్లతో పనులు జరుగుతున్నాయని, రూ.ఐదున్నర కోట్లతో బస్టాండ్ నిర్మాణం త్వరలో పూర్తవుతుందని తెలిపారు. ప్రతిపక్షాల వారు ఏం చేస్తారో చెప్పకుండా తమను తిట్టుకుంటూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. 2018 ఎన్నికల్లో తనకు నోటు ఇచ్చి మరీ ఓటు వేశారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటున్నదని తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ, జడ్పీటీసీ సభ్యులు జలంధర్‌రెడ్డి, ఊషాగౌడ్, బల్దియా చైర్మన్ కుడుముల సత్యం తదితరులు పాల్గొన్నారు.

### పటాకుల మిరుగులు పడి

## నిల్వ ఉంచిన పత్తి దగ్ధం

తాడ్వాయి, నవంబర్ 13: మండలంలోని క్రిష్ణాజివాడి గ్రామంలో ఆదివారం దీపావళి సందర్భంగా పటాకులు కాల్చగా.. మిరుగులు ఇంటి ఎదుట నిల్వ ఉంచిన పత్తిపై పడి కాలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన ఎస్‌బీ వెంకట్‌రెడ్డి పండించిన పత్తిని ఇంటి ఎదుట నిల్వ ఉంచాడు. దీపావళి సందర్భంగా పటాకులు కాల్చడంతో నిప్పు రవ్వలు పత్తిపై పడ్డాయి. దీంతో పత్తికి నిప్పంటుకుంది. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఆరు క్వింటాళ్ల పత్తి కాలిపోయిందని గ్రామస్తులు తెలిపారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన గుజ్జుల్ తండా ఉపసర్పంచ్, గ్రామస్తులు



ఎల్లారెడ్డి 10వ వార్డుకు చెందిన మైనార్టీ యువకులు

# బీఆర్‌ఎస్‌లోకి జోరుగా చేరికలు

ఎల్లారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి, నవంబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. ఆయా పార్టీలకు చెందిన పలువురు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో ఆది, సోమవారాల్లో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే జాజాల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీ కీలక నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరుడు, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్‌గౌడ్ ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని బీఆర్‌ఎస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని 10, 12వ వార్డులకు చెందిన మైనారిటీ యువకులు, మండలంలోని మీసానిపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. లింగంపేట మండలం మెంగారం గ్రామానికి



ప్రశాంత్‌గౌడ్‌కు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సురేందర్

చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా.. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్, ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, నాయకులు పృథ్వీ, సాయిరాం గౌడ్, ప్యాలాల రాములు, నీలకంఠం, ఇమ్రాన్, ముజ్జు, శ్రావణ్‌కుమార్, అరవింద్‌గౌడ్, అనిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి మండలంలోని గుజ్జుల్ తండా ఉప సర్పంచ్ దీప్‌చంద్‌తోపాటు పలువురు తండావాసులు ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సురేందర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధాబలరాం, ఎంపీటీసీ పీర్యానాయక్, దుర్గం శివాజీ, ప్రేమ్‌దాస్ రవి, హేమ్‌సింగ్, రమేశ్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



మీసానిపల్లి గ్రామస్తులు



లింగంపేట మండలం మెంగారం గ్రామ యువకులు

### సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే

## వివరాలు అందజేయాలి

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 13: ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే.. వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వెంటనే అందించాలని ఎస్సై గణేశ్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు గాంధారి మండలం గుర్జాల్‌తండాకు చెందిన నేనావత్ రతన్‌కు సెల్‌ఫోన్‌ను అందజేశారు. అక్టోబర్ 26వ తేదీన ఎల్లారెడ్డిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయగా.. రాజంపేట్ మండలం కొండాపూర్‌లో సెల్‌ఫోన్‌ను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడు నేనావత్ రవికి అందజేశామని చెప్పారు.



రవికి సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్సై గణేశ్

## సీఎం సభ కోసం ఏర్పాట్ల పరిశీలన



హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ శ్రీనివాస్

ఎల్లారెడ్డి, నవంబర్ 13: సీఎం కేసీఆర్ బహిరంగ సభ స్థలం, హెలిప్యాడ్ పనులను వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. పట్టణ శివారులోని సాయినగర్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీకాంత్, సీతాయిపల్లి గంగాధర్ తదితరులు ఉన్నారు.

***పదివేల మందిని తరలిస్తాం..***

సదాశివనగర్, నవంబర్ 13: ఎల్లారెడ్డి పట్టణంలో ఈనెల 15 న నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు సదాశివనగర్ మండలం నుంచి 10 వేల మందిని తరలిస్తామని బీఆర్‌ఎస్ సదాశివనగర్ మండల అధ్యక్షుడు బొల్లిపెల్లి మహేందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆయన సోమవారం మాట్లాడారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సభ కోసం మండలం నుంచి వంద బస్సులు, 70 తూఫాన్లు, 30 డీసీఎంలలో ప్రజలను తరలిస్తామని తెలిపారు.

## కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువకులకు సన్మానం

రామారెడ్డి, నవంబర్ 13: మండలకేంద్రానికి చెందిన పలువురు పోలీసు కానిస్టేబుళ్లకు ఎంపికయ్యారు. దీంతో మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వారిని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ప్యాట్లబేడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లక్కాకుల రాజశేఖర్, పోగుల నడిపి రాజయ్య, కడెం శ్రీకాంత్, కడెం భైరయ్య, ముప్పిడి ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువతతో మున్నూరుకాపు సంఘం బాధ్యులు

## భక్తిశ్రద్ధలతో సోమవతి అమావాస్య



రాగి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 13: ఎల్లారెడ్డి పట్టణ ప్రజలు సోమవతి అమావాస్యను సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. సాయిబాబా ఆలయం, తిమ్మారెడ్డి శివారులో ఉన్న కొత్త హనుమాన్ ఆలయాల్లో మొదటగా శివునికి పూజలు, అభిషేకాలు చేసిన అనంతరం రాగిచెట్టుకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం రాగిచెట్టుకు 108 ప్రదక్షిణలు చేశారు.

### ఇద్దరి నామినేషన్ల తిరస్కరణ

ఎల్లారెడ్డి, నవంబర్ 13: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇద్దరి నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కోసం 16 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని అన్నారు. వాటిలో రెండు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. తిరస్కరణకు గురైన వాటిలో స్వతంత్ర అభ్యర్థి జాట్రోత్ సురేంద్ర, యుగ తులసీ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి దీపక్‌రెడ్డి ఉన్నారని తెలిపారు.